● కలువకొలను సదానంద
● చిత్రాలు: చంద్ర

ఆఖరికి దేవాలయం సమీపంలో రోడ్డు పక్కన హైవేస్ వారి చింతచెట్టు నీడలో కాపురం పెట్టాడు రంగదాసు.

చెట్టు బోదెకు చేరగిలబడిన ట్రంకుపెట్టెలు, సిరిచాపలు, దిండ్లు.

చెట్టు కొమ్మకు ఉరేసుకున్న పాత చీర మడతలో పడుకుని గడియారంలో లోలకంలా ఊగుతున్న పసివాడు.

స్నానాదికాలకు కాబోలు, రోడ్డువైపు నిలబెట్టిన తాటాకుల దడి ఒకటి.

కొళాయి నుంచి నీళ్ళు తెస్తూనో, చెట్టు కింద పొయ్యి ఊదుతూనో గృహ(?)కృత్యాల్లో మునిగిపోయిన రంగదాసు పెళ్ళాం.

బడి నుంచి వచ్చి చెట్టు కింద కంచాలు ముందర పెట్టుకుని కూర్చున్న ఇద్దరు పిల్లలూ.

దారిన పోయేవాళ్ళకి కనిపించే దృశ్యాలివన్నీ.

రంగదాసుది సంచార జీవితం కాదు. పుట్టి పెరిగిన ఊళ్ళో నిన్న మొన్నటి వరకు పరమ నిశ్చబ్దంగానే అయినా పరువుగా కూడా బతికిన రంగదాసు ఇవాళ చెట్టు కింద నిలబడ్డాడంటే, ఇంతకంటే వింత ఇంకొకటి లేదు. కాపురం ఉండటానికి సొంత ఇల్లే ఉండాలన్న నియమం లేదు కదా! అందరివీ సొంత ఇళ్ళే అయితే, పెద్ద మనుషులు కట్టించిన అద్దె కొంపల పేటల్ని నింపటానికి సరిపోయే దయ్యాల్ని ఎక్కణ్ణించి పట్టుకురాగలం? లక్ష జనాభా ఉన్న మునిసిపల్ టౌన్‌లో - అనుకోగానే అద్దె ఇల్లు దొరకడమనేది లాటరీలో లక్షలాది రూపాయలొచ్చినంత అద్భుత విషయమే. అలాగని, పెళ్ళాం పిల్లల్ని రోడ్డు పక్కన దిగబెట్టే ప్రబుద్ధులుంటారా లోకంలో? ప్రయత్నిస్తే ఏ ఎలుకబొక్కో, పావురాయి గూడో దొరక్కపోదు గదా! రంగదాసు ప్రయత్నించాడు. ఫలితం ఎలా ఉంటుందో అతనికి బాగా తెలుసు. అది పీకల మీదికి తెచ్చి పెడుతుంది.

అతన్ని గురించి ఊరు ఊరంతా ఈపాటికే పాకిపోయింది. నరమాంస భక్షకుడికి పిల్లనిచ్చేవాడు ఎంత మూర్ఖుడో, రంగదాసుకు ఇల్లిచ్చేవాడు కూడా అంతే మూర్ఖుడు!

ఈ వైపరీత్యం ఎలా ఏర్పడిందంటారా? కారణం ఉంది. జరిగిందంతా కల కానే కాదు. (వైష్ణవ మాయ కాదు గదా?) మాయాజాలం మతి కట్టూ అసలే కాదు. పదహారణాల పచ్చి వాస్తవం. మీరు దేవుడి ఉనికినీ, దేవుడి లీలల్నీ నమ్ముతున్నవాళ్ళయితే, ఈ కథనాన్ని నమ్మి తీరాలి. ఇందులో అతిశయోక్తి గానీ, వ్యంగ్యోక్తి గానీ ఆవగింజంతైనా లేదు. ప్రతి అక్షరమూ సత్యమే!

చెట్టు కిందికి రావడానికి ముందు ఎక్కడున్నాడు రంగదాసు?

అద్దె కొంపలో.

అద్దె కొంపలోకి మారడానికి ముందు ఎక్కడున్నాడు?

తాతలిచ్చిపోయిన పాత పెంకుటింట్లో.

కథను అక్కణ్ణుంచి మొదలెట్టాలి.

రంగదాసు అర్ధాకలితోనైనా బతుకుతున్నాడంటే, అదంతా 'ప్రజాబంధు' లక్ష్మీరంజన్‌గారి చలవే. డబ్బున్నవాడికి బిరుదులివ్వడం మన జాతి లక్షణం కనుక లక్ష్మీరంజన్‌గారు- ఎలాంటివాళ్లైతేనేం, ప్రజాబంధువైనారు. అతని దగ్గర రాత్రీ పగలూ చేసినా క్షణం తీరిక లేనంత పని రంగదాసుకి. ప్రజాబంధుకు మట్టిని బంగారంగా మార్చే మంత్రాగారాలు అనేకం! ఆ పని సవ్యంగా జరగటానికి మానవ యంత్రాల అవసరం ఎంతో ఉందతనికి. ఆ యంత్రాల్లో రంగదాసొకడు. ఈ యంత్రం ఇంట్లో పిల్లలు ఆకల్తో అవురుమంటూన్న సమయంలో బొద్దుగా, ముద్దుగా ఉన్న అయ్యగారి మనుమల్ని ఎత్తుకుని ఆడిస్తూ ఉంటుంది. కట్టుకున్న పెళ్ళాం ప్రసవవేదనతో బావురుమంటూన్న వేళలో ఈ యంత్రం అయ్యగారి కోడలుగారిని వైద్య పరీక్ష కోసం వేలూరు ఆస్పత్రికి తీసుకువెళుతుంది. అయ్యగారి సేవలో అంగాంగమూ అరిగిపోయిన ఈ యంత్రానికి ఆర్థికావసరాలు లేకుండా ఉంటాయా? ఆ విషయమై అయ్యగారిని కదిపితే ఆయన ప్రసన్నవదనంతో అనే మాటలు ఇవీ: "ఒరే తపస్సు ఫలిస్తే, తక్కినవాళ్ళు కూడా అదే తోవ పడతారు. తరువాత మన నోట్లో మట్టి. ఈ ప్రమాదాన్ని వెంటనే అడ్డుకోవాలి. కనుక ఓ నా మనవలారా! మునిమనవలారా! మీ క్షేమం కోసం, మీ మనవల, మునిమనవల క్షేమం కోసం నేనిప్పుడు తపస్సు చేయబోతున్నాను."

కొడుకులకు, అల్లుళ్ళకు, బావమరదులకు, మనవలకూ బాధ్యతల్ని పంచిపెట్టి అట్టహాసంతో అడవికి వెళ్ళాడు ప్రజాబంధు. కళ్ళు మూసుకుని నిశ్చల మనస్కుడై తపస్సు చేసుకుంటున్న రంగదాసు ఎదుట యాభై గజాల దూరంలో ఒక చెట్టు కింద కూర్చున్నాడు. ముందర బంగారు ప్రతిమను పెట్టుకున్నాడు. పళ్ళెం నిండా నవరత్నాలు పోసుకున్నాడు. ఒక్కో రత్నం చొప్పున ప్రతిమ నెత్తిన పడేస్తూ బిగ్గరగా విష్ణు సహస్రనామం చదవడం మొదలుపెట్టాడు.



రంగడూ! నువ్వొక్కడివేనా? నీలాంటివాళ్ళను ఎంతమందిని పోషించాలి నేను! నీ అదృష్టం కొద్దీ నేనంటూ ఒకణ్ణి ఉన్నాను గనుక నువ్వు ఈ మాత్రంగానైనా ఉంటున్నావు. సంతోషించు. అత్యాశలకు పోవద్దు!" ఎవరు ఎవర్ని పోషిస్తున్నారన్న విషయాన్ని పూజామందిరంలో దేవుడి దగ్గర తప్ప ఇంకొక చోట తలుచుకోడాయన. ఏకాంతంలో పెళ్ళాం పిల్లల దగ్గర తప్ప మరొకరితో చెప్పుకోడు.

ఒక రోజు రంగదాసు పనిలోకి వెళ్ళలేదు. వరుసగా మూడు రోజులు కనిపించకపోయేసరికి, ఏమైపోయాడో కనుక్కురమ్మని మరో మానవ యంత్రాన్ని పంపారు ప్రజాబంధు. యంత్రం తిరిగొచ్చి, "రంగడు తపస్సు చెయ్యడానికి అడవికెళ్ళాడట" అని చెప్పింది.

ప్రజాబంధు అదిరిపడ్డాడు. "తపస్సా! ఎందుకూ?"

"వాడికి తిండీ, బట్టా చాలటం లేదట బాబూ! పైగా అప్పులు కూడానట!"

వెంటనే ఫోనులు మోగేయి. బంధు జనాన్నంతా సమావేశపరిచాడు ప్రజాబంధు. పనివాళ్ళనందర్నీ బయటికి పంపి సింహద్వారాలు మూయించాడు. బంధువుల్ని ఉద్దేశించి ఇలా అన్నాడు: "కొంప మునగబోతున్నది. యంత్రాలు ఆకలి తీరితే పనిచేస్తాయి. కానీ, మానవ యంత్రాలు మాత్రం ఆకలితో ఉంటేనే మన మాట వింటాయి. ఆకలి తీరని వాడొకడు తపస్సు చేస్తున్నాడిప్పుడు. వాడి

ఈ ఇద్దరిలో ఎవరి తపస్సు ఫలించిందో గానీ, కళ్ళు మూసుకున్న రంగదాసు చెవులకు, "వత్సా! నీ భక్తికి మెచ్చితిని! ఇక కనులు తెరువుము" అనే మాట వినిపించింది.

రంగదాసు చెవుల్ని నమ్మలేక కళ్ళు విప్పి చూశాడు. ఎట్ట ఎదుట మూడడుగుల దూరంలో దేవుని పాదాలు కనిపించాయి. అయితే, అవి వెనక్కి తిరిగి ఉన్నాయి. దయ్యమేమోనన్న అనుమానంతో కళ్ళు పైకెత్తి చూశాడు రంగదాసు. దేవుడి వీపు, గిరజాల జుత్తు, దాని మీద కిరీటమూ కనిపించాయి.

"ఎవరు స్వామీ నువ్వు? విష్ణుమూర్తివేనా?"

"సందేహమేల భక్తా?"

"ఎక్కణ్ణుంచి వొచ్చావు స్వామీ"

"చిత్రలోకము నుండి వచ్చిన నటరత్న నందమూరి తారకరామారాయుడని అనుమానించుచున్నావా ఏమి? కాదు, కాదు! నిక్కమైన విష్ణుదేవుండనే నేను. మీ మానవ జాతి నేనుండుటకై సృష్టించి ఇచ్చినది వైకుంఠమే గదా! అక్కడి నుండియే వచ్చినాను."

"వొచ్చావు. బాగానే ఉంది. వెనక్కి తిరిగి నుంచున్నావెందుకూ? నీకు కళ్ళు ముఖాన లేవా?"

"అచట మరియొక భక్తుడున్నాడు గదా నాయనా! ఆ తపో వైభవమును నయనానందకరముగా తిలకించుచున్నాను."

విష్ణుదేవుని కాళ్ళ సందులోంచి ప్రజాబంధుడను చూసిన రంగదాసు, భయభక్తులతో చివాలున లేచి

ఎవరు ఎవర్ని పోషిస్తున్నారన్న విషయాన్ని పూజా మందిరంలో దేవుడి పటం దగ్గర తప్ప ఇంకొక చోట తలచుకోనే తలచుకోడు ఆయన.



పుట్టి, పెరిగిన ఊళ్ళో నిన్న మొన్నటి వరకు పరమ నికృష్టంగానే అయినా పరువుగా కూడా బతికిన రంగదాసు ఇవాళ చెట్టు కింద నిలబడ్డాడంటే ఇంతకంటే వింత లేదు.

నుంచున్నాడు. "స్వామీ! వరం కోరుకోమంటావా?" అన్నాడు.

"వత్సా! మొదట ఆ భక్తునికి వరమొసగి, పిదప నీకిత్తును."

"అదేం స్వామీ! మొదట నా దగ్గరికే గదా వచ్చావు?"

"మొదట వచ్చినది నీ వద్దకే! నేను మొదట చూచినది మాత్రము వానినే గదా!"

"సరే! మీ చిత్తం వచ్చినట్లే ఏడవండి!"

"భక్తా! ఏమి నీ కోరిక" అన్నాడు విష్ణుదేవుడు, దూరంగా ఉన్న ప్రజాబంధును ఉద్దేశించి బిగ్గరగా.

"ఇటు- దగ్గరికిరా చెబుతాను" అన్నాడు ప్రజాబంధు.

నడిచి వెళ్ళాడు దేవుడు.

ధన కనక వస్తు వాహనాలేవీ కోరలేదు ప్రజాబంధు. అవి కావాలనుకుంటే ఈ వెర్రినాగన్నే దిగిరావాలా ఏమిటీ? సంపాదించడం తనకు చేతగాకపోతే గదా? కావాలంటే ఆ కిటుకులేమిటో ఇలాంటివాళ్ళకు ముక్కోటి మందికి తాను చెప్ప గలడు. "స్వామీ! ఆ వెధవ సుఖపడకూడదు. వాడికి వరమిచ్చేటపుడు ఈ విషయం కాస్త గుర్తు పెట్టుకో! ఇంతే నా కోరిక" అన్నాడు తగ్గు గొంతుకతో.

"తథాస్తు" అనేసి, వెనుదిరిగి రంగదాను దగ్గరికి వచ్చాడు దేవుడు. శంఖ చక్ర గదా పద్మాలతో కన్నుల పండుగగా నడిచివస్తున్న ఆ సుందర విగ్రహాన్ని కన్నార్పకుండా చూస్తూ మైమరచి నిలబడిపోయాడు రంగదాను.

"స్వామీ! ఎంత అందంగా ఉన్నావు నువ్వు!"

"ఇది మీ మానవులు తీర్చిదిద్దిన రూపమే కదా నాయనా! మీ కళానైపుణ్యమునే ప్రశంసింపవలె."

"ఎన్ని వేల సంవత్సరాలుగా ఉంటున్నావో నువ్వు. అయినా, నీలో ముసలితనమే లేదు. ఒక్క వెంట్రుకైనా తెల్లబడలేదు గదా!"

"మీ ఊహలలో నేను ఆదిమధ్యాంత రహితుండను. జరామరణములు లేనివాడను. అందుకే ఇట్లున్నాను. సరే, ఇక వరమొసంగుదునా?"

"ఇదిగో, కోరుకుంటున్నాను స్వామీ..."

"కోరుకొనుటేల? నేనే ఇత్తును. నీ ఇల్లు బంగారమగును గాక! చాలునా?"

ర్చ పచ్చినంత పనైంది రంగదానుకు. చాలినంత తిండీ బట్టా ఇమ్మనీ, కష్టాల నుండి గట్టెక్కించమనీ మాత్రమే కోరుకుందామనుకున్నాడు అతను. ఇల్లే బంగారమైపోతుందంటే, ఇక అతని సంతోషానికి అవధులుంటాయా?

"నిజమేనా స్వామీ? నమ్మమంటావా స్వామీ?... ఇది కల కాదు గదా? ఈ కల కరిగిపోదు గదా" అంటూ తడబడిపోయాడు.

"సందేహమెందుకు భక్తా! నేను చచ్చిననేగానీ నా మాటకు తిరుగు లేదు. చూచెదవు గదా, ఇంటికి బొమ్ము."

"నువ్వు చచ్చిపోవటమేమి స్వామీ? నాబోటి ఏబ్రాసి వెధవతోనా నీ తమాషాలు?"

"ఇందు తమాషా ఏమున్నది తండ్రీ! మానవుడెంత గొప్పవాడు! ఎంతటి ఊహాసంపన్నుడు! అట్టివానికే మరణము తప్పకున్నది. ఇక మనిషి చేసిన బొమ్మను, నాకు మరణము లేకుండునా? మేము నిర్జీవ ప్రతిమలము. మానవ మేధ అలసిపోయినపుడు, ఆ జడత్వములో, ఆ అయోమయములో పుట్టినవారము. మనిషిలోని భయము, స్వార్థము, మూర్ఖత్వము, బాధ, వేదన, నిస్సహాయత, అజ్ఞానము, ఆశ, అవకాశవాదమూ మాకు ముక్కోటి రూపములిచ్చినవి. మా అండ జూనుకొని రాజ్యములు వర్ధిల్లినవి. మతములు విస్తరిల్లినవి. భూస్వామ్యము, ధనస్వామ్యము మా రెక్కల నీడలలో కంచుకోటలు నిర్మించుకొన్నవి. నీవే కాదు, మేము గూడ ధనికుల పిడికిళ్ళలో చిక్కుకున్న యంత్రములమే! భక్తి పేర, పూర్వజన్మ కర్మ ఫలము పేర దారిద్ర్యమునకు జోలపాటలు పాడి, మానవజాతిలో అసమానతలను సుస్థిరము జేయుటయే మా పని. అందుకే పరిగణన మాకు

లభించినది. మాకు నిత్యారాధనకు కొదువలేదు. ప్రతి నిమిషము మాకు ఊపిరిపోయుటకు కోట్లాదిమంది ప్రజలున్నారు గనుక సరిపోయినది. లేకున్న మేము గాలి పోయిన తిత్తులమే"

విష్ణుదేవుడు మాటలు ఆపి చూసేసరికి అక్కడ రంగదాసు లేడు. ఈ సోదె వినటం ఎందుకని, ఎప్పుడో ఇంటికి పరుగుతీశాడు.

దగ్గరగా వచ్చి నుంచున్న ప్రజాబంధు, "పిచ్చి మొహమా! వాడితోనా ఈ ప్రేలాపనలన్నీ? చాలుగానీ, ఇక వెళ్దాం వైకుంఠానికి" అంటూ ముద్దుముద్దుగా విష్ణుదేవుడి మూతి మీద పొడిచాడు.

ఇల్లు చేరుకున్న రంగదాసుకు కళ్ళు మిరుమిట్లు గొలిపేయి. మిట్టమధ్యాహ్నపు ఎండలో తన పాత పెంకుటిల్లు బంగారు వన్నెతో ధగధగా మెరిసి పోతోంది. ఇంటి చుట్టూ జనం పోగై విడ్డూరంగా చూస్తున్నారు. గోడ పగుళ్ళలో నిలబడి ఉన్న ఒక బంగారవు బెడ్డను చేతికి తీసుకుని, "అప్పటమైన బంగారమే" అంటున్నాడు కంసాలి కనకాచారి.

రంగదాసు ఒక్క దూకు దూకి ఆ బంగారవు బెడ్డను లాక్కున్నాడు. జనాన్ని దూరంగా తోలేసరికి అతని తల ప్రాణం తోకకొచ్చింది. పెళ్ళాం పిల్లల్ని ఇంటి చుట్టూ కాపలా ఉంచాడు. తాను వీధిలోనే నుంచున్నాడు.

ఇంత బంగారాన్నీ ఏం చెయ్యాలీ, దీన్ని ఎలా కాపాడుకోవాలీ అనే ఆలోచనలు అతని తల నిండా ముసురుకున్నాయి.

"ఇంట్లో బియ్యపు గింజ లేదండీ! పిల్లలంతా మూడు రోజులుగా పస్తులుంటున్నారు" అంది అతని పెళ్ళాం.

రంగదాసు ఇంటి కప్పులోంచి ఓ బంగారవు పెంకును లాగాడు. చాలా బరువుగా ఉంది. దాన్ని సంచీలో వేసుకున్నాడు. వీధిలో వెళ్తోంటే సంచీ బరువనిపించలేదతనికి. బంగారం షాపు యజమాని దగ్గర అంత డబ్బు ఉండదేమోనన్న సంతోషం వల్ల కాబోలు.

బంగారం కొట్టు చేరుకోగానే, "సేటుగారూ! బంగారం కొంటారా" అన్నాడు.

"ఎంతుంది?"

"నాలుగైదు కిలోలుండొచ్చు!"

ఆ మాట విన్న సేటుగారు నిర్ఘాంతపోయారు.

ఆ తరువాత సంచీ నుంచి పెంకును బయటికి లాగిన రంగదాసు కూడా నిర్ఘాంతపోయాడు. ఇప్పుడది బంగారం కాదు. మట్టిపెంకు మాత్రమే! ఇల్లు ఇల్లుగా ఉన్నప్పుడు మాత్రమే బంగారంగా ఉంటుందనీ, విడగొట్టి బయటికి తెస్తే యథాప్రకారం పెంకుగానో, మట్టిబెడ్డగానో మారిపోతుందనీ అర్థమైపోయిందతనికి.

బంగారం కోసం కాకపోయినా, నీడకోసం ఇంటిని రక్షించుకోవలసిన అవసరం ఏర్పడింది రంగదాసుకు. ఇంటిల్లిపాదికీ నిద్ర దూరమైంది. అయినా, దొంగలూ దౌర్జన్యకారుల బెడద తప్పలేదు. అది పనికిరాని బంగారమే అయినా, వారం తిరిగేసరికి రంగదాసు ఇల్లు పునాదులతో సహా మాయమైపోయింది.

ఊరికి రెండో చివర ఉన్న మరో పేటలో ఒక అద్దె ఇల్లు కుదుర్చుకున్నాడు రంగదాసు. అది పూరిల్లు. చుట్టూ మదురు గోడ ఉంది. అర్ధరాత్రి పూట ఆ ఇంట్లో ప్రవేశించింది రంగదాసు కుటుంబం. తెల్లవారి లేచి చూసేసరికి ఇల్లు బంగారంగా మారిపోయి ఉంది. ఇంటి ముందున్న మదురు గోడ అప్పటికే సగం మాయమైపోయింది. ఇంటి యజమాని సంగతంతా తెలుసుకుని రంగదాసును మెడ పట్టి గెంటేశాడు. మరుక్షణం బంగారు పాక మామూలు పూరిపాక అయింది. పోయిన మన్ను పోగా, మదురుగోడ మాత్రం మొండిగా ఉండిపోయింది.

"స్వామీ! ఆ వెధవ సుఖపడకూడదు. వాడికి వరమిచ్చేటప్పుడు ఈ విషయం కాస్త గుర్తు పెట్టుకో!"

అంతే! ఆ తరువాత రంగదాసుకు మరెక్కడా అద్దె ఇల్లు దొరకలేదు. అతనికే కాదు, మరెవరికీ కూడా ఇల్లు దొరకటం గగనమైపోయింది. ఇల్లు కావాలన్న ప్రతివాణ్ణీ అనుమానించసాగారు ఇళ్ళుగల ఆసాములు. పేరు, ఫోటో, సంతకం మొదలైన వివరాలతో సహా, బాధ్యతగల ప్రభుత్వాధికారుల నుంచీ ధ్రువీకరణ పత్రాలు తెమ్మంటున్నారు. వేల మొత్తంలో అడ్వాన్సులు అడుగుతున్నారు.

ఆఖరికి చెట్టు నీడే ఆశ్రయమైంది రంగదాసుకు. దేవుళ్ళనీ, దగాకోరుల్నీ నమ్మి మోసపోయాడతను. బతుకు దైవాధీనమైపోయింది. అరచేతిలో స్వర్గం చూపించిపోయే నాథులే అందరూ! అద్దె ఇంట్లోకీ వెళ్ళలేడు తానూ; సొంత ఇల్లూ కట్టుకోలేడు. దేవుడు చచ్చిపోవటమొక్కటే అతని సమస్యకు పరిష్కారం. ఏనాటికైనా దేవుడు అంతరించకపోతాడా అన్నదే అతని ఆశ. అయితే, దేవాలయానికి వెడుతున్న వాళ్ళను చూసినప్పుడల్లా అతని ఆశ నీరుగారిపోతుంటుంది. ఆ కోపంలో అప్పుడప్పుడూ భక్తాగ్రేసరుల వెంటబడి తరుముతూ ఉంటాడు. అందుకతన్ని పిచ్చివాడన్నారందరూ. మరేమో, వాళ్ళందరికీ దేవుడి పిచ్చి బాగా తలకెక్కిందంటాడు రంగదాసు. ■